సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 21 మే 2024 పేజీలు 8

# నిబంధనలు బేఖాతర్

- యథేచ్ఛగా స్కూళ్లలో సమ్మర్ క్యాంపులు
- నాలుగు గోడల మధ్యే చిన్నారుల బాల్యం
- తుంగలో తొక్కుతున్న ప్రభుత్వ ఆదేశాలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు




కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :మా వద్ద సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఇక్కడ ఇన్డోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్ ఉంటాయి. 45 రోజులకు అతి తక్కువ ఫీజు అంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఆకట్టుని చిన్నారుల జీవితాలను నాలుగు గోడ మధ్యే నలిపేస్తున్నాయి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు. ఎండాకాలం సెలవుల్లో పాఠశాలలు ఎలాంటి సమ్మర్ క్యాంపులు, క్లాస్లు నిర్వహించ కూడదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ని బంధనలకు నీళ్లు వదులుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను భేఖతారు చేస్తున్నారని తెలిసినా ప్రైవేట్పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యంగా హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలోని పలు ప్రైవేట్ పాఠశా లలు కొన్ని రోజులుగా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**యథేచ్ఛగా సమ్మర్ క్యాంపులు..** సమ్మర్ హాలీ డేస్లలో పిల్లలు ఇంటి వద్దే ఉంటే నేర్చుకున్నదంతా మర్చిపోతారు. ఇలాంటి సమయంలోనే ఎక్కువగా పిల్లలకు నేర్పించాలి. మా స్కూల్లో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ఉదయం నుంచి కరాటే, డ్యాన్స్, చెస్, స్విమ్మింగ్, మ్యూజిక్, చెస్, అబాకస్, సింగింగ్ వంటివి ఎన్నో నేర్పిస్తామంటూ ఇటీవల పలు ప్రైవేట్ స్కూల్వారు తల్లిదండ్రులను మభ్యపెట్టి, పాఠశాలకు వచ్చేలా ఫీజులను ఆఫర్లుగా చెబుతూ క్యాంపులు ప్రారంభించాయి. ఇదే మైకంలో పిల్లలను క్యాంపులకు పంపిస్తున్న తల్లిదండ్రులకు ఇప్పుడు ఇంకో సమస్య వచ్చి పడింది. ఎన్నో ఆశలు చూపి, పిల్లలకు అన్నీ నేర్పిస్తామని చెప్పి ఫీజులు ముందే వసూలు చేశారు. ఇప్పుడు తరగతులు సరిగ్గా నిర్వహించకుండా, క్యాంపనింగ్ బాటపడుతున్నారు టీచర్లు. మొత్తంగా సమ్మర్ క్యాంపులకు వెళ్లే చిన్నారి విద్యార్థులు నాలుగు గోడల మధ్య నలుగుతుండగా, మా పిల్లలు ఇంకా నేర్చుకోవాలనే కోరికతో ఫీజులు కట్టిన తల్లిదండ్రులు క్యాంప్లో ఏ ఒక్క తరగతి సరిగా నిర్వహించడం లేదని తెలిసి తలలు పట్టుకుంటున్నారు. స్కూల్ వెళ్లి నిలదీస్తున్న తల్లిదండ్రులకు టీచర్ల నుంచి మరెన్నో మభ్యపెట్టే మాటలు ఎదురవుతు న్నాయి. ముఖ్యంగా మీ పిల్లలు ఈ తరగతిలో వీక్ గా ఉన్నారు. ఇంకా అక్షరాలు కూడా రావడంలేదని, మా పాఠశాలలోనే కొనసాగించండని ఇతర పాఠశాలల విద్యార్థులను కూడా అక్కడే చేర్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

**ప్రభుత్వ ఆదేశాలు భేఖతారు..** సమ్మర్ హాలీడేస్లో ఎలాంటి క్యాంప్లు కానీ, తరగతులు కానీ నిర్వహించ కూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇవేవీ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయి పలు ప్రైవేట్ పాఠశాలలు. యథేచ్ఛగా సమ్మర్ క్యాంప్లు కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే సగం సెలవులు పూర్తి కాగా, మరికొన్ని రోజులు ఉండగా, ఈ క్యాంప్లు హాలీడేస్ అయ్యే వరకు కొనసాగనున్నాయని టీచర్లు చెబుతున్నారు.

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు..** హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలోని పలు పాఠశాలలు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నా విద్యా శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పలు చోట్ల సమ్మర్ క్యాంప్లు నిర్వహిస్తున్నారని ఎవరైనా వారి దృాఎష్టికి తీసుకెళ్తే, తమ దృాష్టికి ఇప్పటి వరకు రాలేదని, చర్యలు తీసుకుంటామంటూ సర్ది చెబుతున్నారు. మరికొన్ని రోజులు మాత్రమే వేసవి సెలవులు ఉండడంతో ఇప్పటికైనా చిన్నారులకు స్వేచ్ఛనివ్వాలని, సమ్మర్ క్యాంప్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల వలయంలో

# బిఎన్‌రెడ్డినగర్ కాలనీ

- డ్రైనేజీ సమస్యతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు
- కాలనీలో అత్యధికంగా ఉన్న హాస్టళ్లతోనే సమస్యలంటున్న కాలనీ వాసులు
- హాస్టళ్లను తొలగించాలంటున్న కాలనీ వాసులు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి సాగర్ రహదారి పక్కనే ఉన్న బిఎన్‌రెడ్డినగర్ కాలనీ వాసులు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చూడ్డానిక అన్ని విధాలుగా బాగానే అనిపించినా కూడా చిన్న పాటి వర్షానికి కాలనీలోని వీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తుంది. బిఎన్‌రెడ్డినగర్ ప్రధాన రహదారి నుంచి కాలనీ అంతర్గత రోడ్ల ద్వారా ఇళ్లలోకి వెళ్లాడానికి పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో ఇళ్లకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో ఉన్న హాస్టళ్ల మూలంగానే సమస్యలు తెలత్తుతున్నాయని, ఏ కాలనీలో లేని విధంగా బిఎన్‌రెడ్డినగర్ కాలనీలో 20కి పైగా హాస్టళ్లు ఉన్నాయని వాటి మూలంగా డ్రైనేజీ సమస్యలతో పాటు వీధుల్లో న్యూసెన్స్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బిఎన్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు కాలనీ వాసులు హాజరై కాలనీ నివాస ప్రాంతంలో ఉన్న వాణిజ్య హాస్టళ్ల వల్ల జరుగుతున్న సమస్యలను ఏ కరువు పెట్టారు. కాలనీలో సమస్యలకు కారణమవుతున్న హాస్థళ్లను తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. బిఎన్‌రెడ్డినగర్ కాలనీ దాదాపు 7వందల గృహ సముదాయాలతో కలిగి ఉందని, ఇక్కడ ఉన్న లేడీస్ హాస్టళ్ల వల్ల కాలనీ వాసులు అనేకరకమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిగతా 2లో



## ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో...

# దేశానికి బంగారు పతకం తెచ్చిన శశాంక్ గౌడ్

- ఘన స్వాగతం పలికిన భాగ్యనగరం
- పులకించిన పాతబస్తీ,,,శశాంక్ గౌడ్‌కు నగరవాసుల నీరాజనం

మిగతా 2లో

చార్మినార్, మేజర్ న్యూస్: చైనాలోని హాంకాంగ్ లో జరిగిన ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ భారత దేశానికి బంగారు పతాకం సాధించిన హైదరాబాద్ పాతబస్తీకి చెందిన శశాంక్ గౌడ్ కు భాగ్య నగర వాసులు ఘన స్వాగతం పలికారు.



## ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో...
# దేశానికి బంగారు పతకం తెచ్చిన శశాంక్ గౌడ్

**మొదటి పేజి తరువాయి :** ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు చైనాలోని హాంకాంగ్ లో హాంకాంగ్లో జరిగిన ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ జరిగింది. ఈ పోటీల్లో భారతదేశం తరపున ఏడుగురు పాల్గొన్నగా వీరిలో హైదరాబాద్ పాతబస్తీలోని గొల్లకిడికిలో నివాసముండే శశాంక్ గౌడ్ బంగారు పతాకం సాధించారు. అనంతరం ఆయన హైదరాబాద్ నగరానికి చేరుకొగా పురానాపూలనుండి పార్థివాడ, గొల్లకిడికి మీదుగా జెడి హౌస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అడుగడుగున నగర వాసులు శశాంక్ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ పాతబస్తీ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన శశాంక్ గౌడ్ ను పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీ పురానాపూల్ గొల్లకిడికి నివాసి, ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ బీ విద్యను అభ్యసిస్తున్న బొంగు శశాంక్ గౌడ్ బారతదేశానికి ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల నగర ప్రముఖులు, ఉస్మానియా యూనివర్శటీలోని ప్రొఫెసర్లు, సహ విద్యార్థులు శశాంక్ గౌడ్ ను ప్రశంసించారు. పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో దాదావు 38 ఏళ్ళ తరువాత అంతర్జాతీయ స్థాయి బంగారు పతాకం సాధించారు శశాంక్ గౌడ్. మన దేశ జాతీయ జెండాలను చేతిబట్టి క్రీడాభిమానులు శశాంక్ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. మన దేశ ఖ్యాతిని అందులోనూ హైదరాబాద్ పాతబస్తీ పేరును అంతర్జాతీయ స్థాయిలో శశాంక్ గౌడ్ చాటి చెప్పారని భాగ్యనగర వాసులు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంగు శశాంక్ గౌడ్ కు సన్మానం చేశారు. శశాంక్ గౌడ్ తోపాటు వివిధ స్థాయిలో పతకాలు సాధించిన మిగితా ఆరు గురు క్రీడాకారులను కూడా సన్మానించారు. తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఛైర్మన్ బొంగు బుచ్చి దాస్ గౌడ్ సారథ్యంలో సాగిన ఈ సన్మాన కార్యక్రమంలో ఆసోసియేషన్ అధ్యక్షులు రమేష్ గౌడ్, కార్యదర్శి జోసెఫ్, హైదరాబాద్ నవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు త్యాగరాజు, కార్యదర్శి దయానంద్, ఎన్ఎస్ఈయు నేత బొంగు అఖిల్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నేత బొంగు నిఖిల్ కుమార్ గౌడ్ తదితరులు అభినందించారు. ఇలాంటి బంగారు పతకాలు మన క్రీడాకారులు దేశానికి మరిన్ని తెచ్చిపెట్టాలని ఈ సందర్భంగా తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఛైర్మన్ బొంగు బుచ్చి దాస్ గౌడ్ క్రీడాకారులను ఉద్దేశించి పేర్కొన్నారు.

**ేశానికి బంగారు పతాకం తెచ్చిన ఆ ఇద్దరు**
**ఆ ఇద్దరు తండ్రి కొడుకులు కావడం మరో విశేషం**







హైదరాబాద్ లోని పాతబస్తీలోని గొల్లకిడికి ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులను అందించింది. అంతేకాదు మన దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసింది. ఇలా రెండు సార్లు మన దేశ ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసింది గొల్లకిడికి చెందిన ఇద్దరు క్రీడాకారులు. ఆ ఇద్దరు కూడా ఒకే కుటుంబంలోని వారు కావడం ఒక విశేషమైతే వారి ఇద్దరు తండ్రి కొడుకులు కావడం మరో ఆసక్తికర అంశం. హైదరాబాద్ పాతబస్తీలోని గొల్లకిడికి చెందిన బొంగు బుచ్చిదాస్ గౌడ్ 1987 సంవత్సరంలో కేరళలో జరిగిన ఏషియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో భారతదేశానికి బంగారు పతాకం తెచ్చిపెట్టారు. నాటి నుంచి నేటి వరకు ఈ పోటీల్లో భారతదేశానికి మరే క్రీడాకారుడు బంగారు పతాకం తెచ్చిపెట్టలేకపోయారు. ఈ లోటును గ్రహించారేమో గానీ బొంగు బుచ్చిదాస్ గౌడ్ మరోసారి దేశానికి బంగారు పతాకం తెచ్చిపెట్టాలన్న తపనతో తన కొడుకు బొంగు శశాంక్ గౌడ్ ను ఈ క్రీడాలో రాణించేలా ప్రోత్సహించారు. బొంగు శశాంక్ గౌడ్ బ్యాలం నుండే పవర్ లిఫ్టింగ్ లో రాణించారు. తన తండ్రి, అంతర్జాతీయ గోల్డ్ మెడలిస్ట్ బొంగు బుచ్చిదాన్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకున్నాడు. అంతర్ జిల్లా, అంతరాష్ట్రీయ, జాతీయ స్థాయిలో ఉత్తమోత్తమ ప్రదర్శనతో ఎన్నో పథకాలు సాధించాడు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో వవర్ లిఫ్టింగ్లో గోల్డ్ మేడల్ సాధించాడు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ బి (న్యాయశాస్త్రం) చదువుతున్న శశాంత్ గౌడ్ ఒకవైపు చదువులో రాణిస్తూనే మరోవైపు ఫవర్ లిఫ్టింగ్ పైన అంతే మనస్సు కేంద్రీకరించాడు. 2017 నుండి లాల్ బహదూర్ స్టేడియంలో కోచ్ వికుమార్ వద్ద శిక్షణ తీసుకొంటున్నారు. మే 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు హాంకాంగ్లో జరిగిన ఏషియన్ ఎక్విప్ట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్, యూనవర్సిటీ కప్ 2024 పోటీలకు బొంగు శశాంక్ గౌడ్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఏడుగురు క్రీడాకారులు ఎంపిక కాగా పురానాపూల్ గొల్లకిడికి నివాసి, బహదూర్వ్రా నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు శశాంత్ గౌడ్ ఒకరు. 120 ప్లస్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలో ఉస్మానియా యూనివర్సిటీ తరవున భారత దేశానికి పవర్ లిఫ్టింగ్ ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించి దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. దీంతో బొంగు శశాంక్ గౌడ్ ను తండ్రికి తగ్గ తనయుడు అంటు ప్రశంసిస్తున్నారు. మరోవైపు 1987లో దేశానికి పవర్ లిఫ్టింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన బొంగు బుచ్చిదాస్ గౌడ్ ను కూడా పలువురు ప్రశంసించారు. మరోసారి కొడుకు శశాంక్ గౌడ్ ద్వారా దేశానికి అంతర్జాతీయ బంగారు పతాకం సాధించి దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారని బొంగు బుచ్చిదాస్ గౌడ్ ను పలువురు ప్రశంసిస్తున్నారు.

## సమస్యల వలయంలో
# బిఎన్‌రెడ్డినగర్ కాలనీ

**మొదటి పేజి తరువాయి :** సాయంత్రం 6 దాటిన తరువాత కాలనీ వీధుల పరిస్తితి శృంగార పార్కులుగా మారుతున్నాయని చెప్పుకోవడానికి కూడా సిగ్గు పడే పరిస్థితి ఉందని వాపోయారు. హాస్టళ్లలో ఉన్న అమ్మాయిలను కలవడానికి వచ్చే అల్లరి మూకలు ప్రశ్నించిన కాలనీ వాసుల పైకి దాడులకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హాస్టళ్ల యాజమాన్యాల దృష్టికి తీసుకువెలితె వారు బాధ్యతా రహితంగా మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అంటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాలనీలోని వాణిజ్య లేడీస్ హాస్టళ్లమూలంగా కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి నిత్యం మ్యాన్ హోల్స్ పొంగి పొర్లి కాలనీ వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తుందని వారు వివరించారు. తద్వారా కాలనీలో త్రాగునీరు కూడా కలుషితం అవుతుందని వారు తెలిపారు. కాలనీలో డ్రైనేజీ, ట్రాఫిక్, శాంతి బధ్రతల సమస్యలకు కారణమవుతున్న హాస్టళ్ల విషయంలో జి.హెచ్.ఎమ్.సి, పోలీసులు దృష్టి సారించి తగు చర్యలు తీసేకోవాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి. పురుషోత్తమ్‌రెడ్డి, కార్యద ర్శి ధన్‌రాజ్, ఉపాధ్యక్షులు ఇ. నవీన్‌కుమార్, కోశాధికారి బి. రాములు, కల్చరల్ సెక్రటరీ రవికిరణ్‌రెడ్డి, సభ్యులు నర్సిరెడ్డి, బిక్షపతిలు సంబందిత అధికారులను కోరారు. సమస్యలను ఇంతకు ముందే పలుమార్లు జిహెచ్ఎమ్‌సి, పోలీసుల దృష్టికితీసుకువెళ్లామని తిరిగి మరలా సమస్యలను ఉన్నతాధికారులకు వివరించి అవసరమైతే ఆంధోళనాకార్యక్ర మాలకు సిద్దమవుతామని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.

## షిర్డీసాయిబాబా దేవాలయంలో ఘనంగా ఐదవ వార్షికోత్సవ పూజ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంను నిర్మించి ఐదేళ్ళు పూర్తి అయిన సందర్భంగా గురువారం ఆలయంలో ఐదవ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నీలకంఠం ,కృష్ణయాదవ్, ఆశోక్‌కుమార్, బాల్‌రాజ్, సత్యనారాయణరెడ్డి,ఆంజనేయులుకల్సి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, కాకడ హారతి, అభిషేకం, అర్చన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులంద రికి తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి,సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలు
### రామలింగేశ్వర ఆలయంలో అన్నదానం చేసిన ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం బిఎన్‌రెడ్డినగ ర్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, రామ్మోహన్‌గౌడ్ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్, సాహెబ్‌నగర్ దుర్గాస్థలి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ముఖ్య అతిధిగా హాజరై భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి వైస్ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, కార్యదర్శి నాగరాజు, హరినాద్ రావు, నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి శేఖర్, పారంద స్వామి, నాగమణిరెడ్డి, అరుణ, స్వప్న, వరలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; రంగారెడ్డి జిల్లా టివిడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సీనియర్ పాత్రికేయుడు తాటిపత్తి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరూర్ నగర్ కార్యాలయం వద్ద సోమవారం ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు జర్నలిస్టులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖడ్గం సుభాష్, తగరం సత్యనారాయణ, శ్రీకాకోళ్ల రాజు గుప్తా, మల్కాజ్గిరి కుమార్, భవాని ప్రమోద్, బండి నరేందర్, అనిల్ కుమార్, టి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్,చాంపియన్ షిప్ గెలుపొందిన సలోమి




కాప్రా, మేజర్ న్యూస్..గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్సు ఛాంపియన్ షిప్ 2024, మే 19 న మనోహర్ పరికర్ గోవా ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల లో కాప్రా గాంధీ నగర్ కు చెందిన కురునెల్లి సలోమి అండర్ 17 విభాగం నుండి పాల్గొని గోల్డ్ మెడల్ గెలుపొందినది.. గెలుపొందిన సలోమికి గోల్డ్ మెడల్ ను సర్టిఫికెట్, చాంపియన్ షిప్ కప్ ను డైరెక్టర్ సాయికుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో, నేపాల్ మాస్టర్స్, గ్రాండ్ మాస్టర్ సత్య శంకర్ ,మాస్టర్స్ కేశవ్ గౌడ్, చందర్.యాదవ్, దయాకర్ గారు తెలంగాణా మాస్టర్స్ పాల్గొన్నారు.

# కొబ్బరి నీరు..వేసవిలో మానసిక, శారీరక ఉల్లాసం



హైదరాబాద్ మెజర్ న్యూస్ : మండే వేసవి వచ్చింది, అందుకే ఇది ఆర్ద్రీకరణ (హైడ్రేషన్)కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం. సరైన హైడ్రేషన్ అనేది మొత్తం ఆరోగ్యం, ఇంకా శక్తిని కాపాడుకోవడంలో కీలకమైన అంశం అని డా. భావనా శర్మ, హెడ్ – న్యూట్రిషన్ సైన్స్, ఐటిసి లిమిటెడ్, బి నేచురల్ మాట్లాడుతూ తేమతో కూడిన నెలల్లో ఇది మరింత కీలకం. నిర్జలీకరణం(డీహైడ్రేషన్)తో అలసట, మైకము, తలనొప్పులు ఇంకా మానసిక బలహీనత వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాస్తవానికి, తేలికపాటి నిర్జలీకరణం కూడా మానసిక పనితీరును గణనీయంగా ప్రభావితం చేస్తుందని, జ్ఞాపకశక్తి, శ్రద్ధ ఇంకా మనో పరిస్థితిని ప్రభావితం చేస్తుందని పరిశోధనలో తేలింది. అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా (అసోచామ్) అందించిన ఇటీవలి నివేదికలు పెరుగుతున్న ఆందోళనను ప్రస్ఫుటంగా వెల్లడిస్తున్నాయి. భారతీయ శ్రామికశక్తిలో గణనీయమైన భాగం నిర్జలీకరణ-ప్రేరిత అలసటను అనుభవిస్తోందని, ఇది ఉత్పాదకత తగ్గడానికి దారితీస్తుందని అసోచామ్ నివేదిక తెలియజేసింది. ఇది కేవలం పని గురించి మాత్రమే కాదు; నిర్జలీకరణం అనేది మీ వ్యాయామాలు, దృష్టి మరియు మొత్తం శ్రేయస్సుపై ప్రభావం చూపుతుంది. సిఫార్సు చేసిన రోజువారీ ద్రవం, పురుషులకు 3000 మి.లీ. మరియు స్త్రీలకు 2200 మి.లీ కాగా, ఇది తగినంత స్థాయి కంటే ఎక్కువ. ఆర్ద్రీకరణ అందించే ఆహారాలు మరియు పానీయాలను ఒక మనిషి దినచర్యలో చేర్చడం ద్వారా శరీరం తేమగా, నీటితో ఉండటానికి ఉత్తమ మార్గాలలో ఒకటి. లస్సీ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు వంటి సాంప్రదాయ భారతీయ పానీయాలు రుచికరమైనవి మాత్రమే కాకుండా ఎంతో ఎక్కువ నీటిని కలిగి ఉంటాయి. అన్నింటిలోనూ, లేత కొబ్బరి నీరు చాలా సహజమైన ఆర్ద్రీకరణ, తాజాదనం అందించే పానీయాలలో ఒకటి. పొటాషియం, సోడియం వంటి సహజమైన ముఖ్యమైన ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వలన ఇది తక్షణమే శక్తిని పెంచుతుంది, అలాగే చెమట నుండి కోల్పోయిన ఎలక్ట్రోలైట్లను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. లేత కొబ్బరి నీళ్లతో ఇతర ప్రయోజనాలు ఏమిటంటే, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది, చర్మం ఇంకా జుట్టు అలాగే ఇతర శరీర అవయవాలపై గొప్ప ప్రభావం చూపుతుంది. అదనంగా, దానిలో ఉండే సహజమైన తీపి, చక్కెర పానీయాలకు సరైన ప్రత్యామ్నాయంగా చేస్తుంది. రోజులో ఎప్పుడైనా సరే లేత కొబ్బరి నీళ్ళు తాగవచ్చు; అయితే, ఉదయం లేదా వ్యాయమం తర్వాత దీనిని తాగాలని సిఫార్సు చేయబడింది. దీనిని అన్ని వయస్సుల వ్యక్తులతో పాటు పిల్లలు కూడా తీసుకోవచ్చు. ఎక్కువ పొటాషియం స్థాయిలు లేదా ఏవైనా గుర్తించిన మూత్రపిండ సమస్యలు ఉన్న వ్యక్తులు మాత్రమే అదనపు కొబ్బరి నీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. లేత కొబ్బరి నీళ్ల అసలు రూపానికి ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు, అందుకే నేడు బి నేచురల్ వంటి బ్రాండ్లు అనుకూలమైన పెట్ బాటిళ్లలో ప్యాక్ చేసిన లేత కొబ్బరి నీటిని అందిస్తున్నాయి. చక్కెర అసలు ఏమాత్రం జోడించకుండా, కృత్రిమ రుచి లేకుండా ఉండే ఇవి, ప్రయాణంలో తీసుకెళ్లడానికి సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉంటాయి. సరైన ఆర్ద్రీకరణ అనేది సరైన మానసిక, శారీరక పనితీరుకు మూలస్తంభంగా నిలుస్తుంది, ప్రత్యేకించి మనం వేసవి నెలల్లో ఉన్నప్పుడు ఇది చాలా ముఖ్యం. వైవిధ్యభరిత సమతుల్య ఆహారంలో భాగంగా లేత కొబ్బరి నీటిని చేర్చడం ద్వారా, రోజంతా శరీరం నీటితోను, అలాగే శక్తివంతంగా ఉండేలా చూసుకోవచ్చు.

# 'రైతులను ఆదుకోవాలి'-గోపరాజు రవి



ముసీరాబాద్,మేజర్న్యూస్ : అకాల వర్షాలతో రైతులు చేతికవచ్చిన తమ ధాన్యం వానలపాలవడంతో లబోదిబో మంటున్నారని, దుఃఖపడుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీతెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోపరాజు రవి పేర్కొన్నారు. పంటలునష్టపోవడం, ధాన్యాం తడిసిపోవడం ద్వారా సంవత్సర మంతా కష్టపడిన రైతుకంట కన్నీరు వొలుకుతుందని ఆయన ఆవే దన వ్యక్తం చేసారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని,తడిసిన ధాన్యాన్ని కొనాలని ఆయన కోరారు.

# 'గ్లోబల్ ఐకాన్'..జానపద కోకిల ' సరళ '



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : మంజునాథ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కీసర మంజులగౌడ్ ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం రవీంద్రభారతిలో కనులపండువగా జరిగింది. పలురంగాలకు చెందిన ప్రతిభావంతులకు పురస్కారాలను ప్రదానం చేసారు.జానపద కోకిల సోమిశెట్టి సరళ స్పెషల్ గెస్ట్‌గా విచ్చేసారు. గ్లోబల్ ఐకాన్ అవార్డుతో గాయని సరళను సంస్థ ఘనంగా సత్కరించింది.బీసీనేత ఆర్.కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు బీసీ కమిషన్ ఛైర్మెన్ అతిథులుగా హాజరయ్యారు.

# మంజునాథ ఫౌండేషన్ వార్షికోత్సవం



కీసర మంజులాగౌడ్ మంజునాథ ఫౌండేషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో పలువురికి గ్లోబల్ ఐకాన్ అవార్డులు ప్రదానం చేసారు. ఆర్.కృష్ణయ్య, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, వకుళాభరణం కృష్ణమోహన్‌రావం, మౌనశ్రీమల్లిక్ , మాణిక్, దైవజ్ఞశర్మ, కిరణ్, క్రిష్.పృథ్వీ, బుర్రాశ్రీనివాస్‌గౌడ్, గుజ్జక్రిష్ణ,దర్గచిన్నబ్బాయి,లలితాయాదవ్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుకలు జరిగాయి. –ముషీరాబాద్/రవీంద్రభారథి,మేజర్న్యూస్

# నివాళి



టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి ని పురస్కరించుకుని గన్‌పార్క్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి సామాజిక కార్యకర్త వాణిప్రదీప్ ఘననివాళులు అర్పించారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

# ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ మేడ్చల్ లోని శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై శ్రీ బీరప్ప ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు....


**IN THE COURT OF THE HON'BLE MACT CUM FAMILY COURT JUDGE AT :: MAHABUBNAGAR**
**O.P. No. 336 of 2023**

Between:
J.Chandu ...Petitioners
And
Ahmed Alay ...Respondent

**NOTICE**

To,
Ahmed Alay S/o Masood Alay, aged 30 years, Occ: Driver cum owner of Mahindra XUV 500 Motor car bearing No. TS13EV2379 R/o H.No. 23-1-348, Alija Kotla, Jaffery Galli, Charminar, Hyderabad. 500002 ...Respondent

Take notice that the above O.P. filed for compensation under 166 of M.V.Act 1988, against you and others and it is posted on 21-06-2024 for your appearance, in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Court on 21-06-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.

"By the order of the Court"
**J.RAVI KUMAR**
Advocate, Mahabubnagar
Cell: 9440567636



**IN THE COURT OF THE HON'BLE MACT CUM FAMILY COURT JUDGE AT :: MAHABUBNAGAR**
**O.P. No. 335 of 2023**

Between:
Julapally Anjilappa and another ...Petitioners
And
Ahmed Alay ...Respondent

**NOTICE**

To,
Ahmed Alay S/o Masood Alay, aged 30 years, Occ: Driver cum owner of Mahindra XUV 500 Motor car bearing No. TS13EV2379 R/o H.No. 23-1-348, Alija Kotla, Jaffery Galli, Charminar, Hyderabad. 500002 ...Respondent

Take notice that the above O.P. filed for compensation under 166 of M.V.Act 1988, against you and others and it is posted on 21-06-2024 for your appearance, in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Court on 21-06-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.

"By the order of the Court"
**J.RAVI KUMAR**
Advocate, Mahabubnagar
Cell: 9440567636



Rainbow Children's Hospital
It takes a lot to treat the little.

**RAINBOW CHILDREN'S MEDICARE LIMITED**
(formerly known as 'Rainbow Children's Medicare Private Limited')
**CIN: L85110TG1998PLC029914**
Regd. Office : 8-2-120/103/1, Survey No. 403, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana-500034
Corp. Office : 8-2-19/1/a, Daulet Arcade, Karvy lane, Road No.11, Banjarahills, Hyderabad, Telangana-500034
Tel: +91 40 4969 2244, E-mail : companysecretary@rainbowhospitals.in

**EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31 MARCH 2024**

(Rs. in Millions)

| Sl No. | Particulars | STANDALONE | | | |
|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | Year to Ended | |
| | | 31/03/2024 | 31/03/2023 | 31/03/2024 | 31/03/2023 |
| | | Audited | Audited | Audited | Audited |
| 1(a) | Total Revenue from Operations | 3,257.57 | 3,027.29 | 12,365.62 | 11,139.90 |
| 1(b) | Other Income | 122.35 | 86.42 | 369.48 | 312.29 |
| | **Total Income** | **3,379.92** | **3,113.71** | **12,735.10** | **11,452.19** |
| 2 | Net Profit for the period/year (before Tax, Exceptional and Extraordinary items) | 684.24 | 715.54 | 2,892.17 | 2,774.64 |
| 3 | Net Profit for the period/year before Tax (after Exceptional and Extraordinary items) | 684.24 | 715.54 | 2,892.17 | 2,728.34 |
| 4 | Net Profit for the period/year after Tax (after Exceptional and Extraordinary items) | 504.36 | 555.84 | 2,148.91 | 2,058.93 |
| 5 | Total Comprehensive Income for the period/year [comprising profit for the period/year (after tax) and Other Comprehensive Income (after tax)] | 513.39 | 552.14 | 2,161.79 | 2,062.54 |
| 6 | Paid up Equity Share Capital (Face value of Rs.10 each) | 1,015.02 | 1,015.02 | 1,015.02 | 1,015.02 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) | | | 11,837.49 | 9,868.86 |
| 8 | Earnings per Share (EPS) (of Rs. 10 each) (Not annualized for the quarter) | | | | |
| | a) Basic EPS (in Rs.) | 4.97 | 5.51 | 21.17 | 20.40 |
| | b) Diluted EPS (in Rs.) | 4.97 | 5.51 | 21.17 | 20.40 |

| Sl No. | Particulars | CONSOLIDATED | | | |
|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | Year to Ended | |
| | | 31/03/2024 | 31/03/2023 | 31/03/2024 | 31/03/2023 |
| | | Audited | Audited | Audited | Audited |
| 1(a) | Total Revenue from Operations | 3,411.02 | 3,169.66 | 12,969.00 | 11,735.74 |
| 1(b) | Other Income | 127.77 | 88.98 | 370.64 | 308.65 |
| | **Total Income** | **3,538.79** | **3,258.64** | **13,339.64** | **12,044.39** |
| 2 | Net Profit for the period/year (before Tax, Exceptional and Extraordinary items) | 691.74 | 701.02 | 2,948.13 | 2,817.79 |
| 3 | Net Profit for the period/year before Tax (after Exceptional and Extraordinary items) | 691.74 | 701.02 | 2,948.13 | 2,817.79 |
| 4 | Net Profit for the period/year after Tax (after Exceptional and Extraordinary items) | 510.65 | 538.63 | 2,182.87 | 2,123.77 |
| 5 | Total Comprehensive Income for the period/year [comprising profit for the period/year (after tax) and Other Comprehensive Income (after tax)] | 519.60 | 535.45 | 2,196.21 | 2,128.11 |
| 6 | Paid up Equity Share Capital (Face value of Rs. 10 each) | 1,015.02 | 1,015.02 | 1,015.02 | 1,015.02 |
| 7 | Reserves (excluding Revaluation Reserve ) | | | 11,574.25 | 9,584.08 |
| 8 | Earnings per Share (EPS) (of Rs. 10 each) (Not annualized for the quarter) | | | | |
| | a) Basic EPS (in Rs.) | 5.02 | 5.31 | 21.38 | 20.89 |
| | b) Diluted EPS (in Rs.) | 5.02 | 5.31 | 21.38 | 20.89 |

**Notes:**
1 The above results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on 19 May 2024.
2 The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
3 The full format of the Quarterly/Annual Financial Results is available on the stock exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's web site www.rainbowhospitals.in.

*for and on behalf of the Board of Directors of*
**Rainbow Children's Medicare Limited**
**Sd/-**
**Dr. Ramesh Kancharla**
Chairman and Managing Director
**DIN: 00212270**

**Date:** 19 May 2024
**Place:** Hyderabad

# వెంకటరమణ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల

- కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ ప్రాంతం పరిశీలన
- వనస్థలి కాలనీల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా
- కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్దే లక్ష్యంగా, కాలనీ వాసుల సంక్షేమమే ద్యేయంగా పని చేస్తానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అందులో భాగంగానే డివిజన్‌లోని కాలనీలలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లోని గుంటి జంగయ్యనగర్ కాలనీలో గత కొన్నేళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించానని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 1.90 కోట్ల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో క్రిష్టియన్ కాలనీ నుండి వెంకటరమణ కాలనీ మీదుగా ఓంకార్‌నగర్ సాగర్ రహదారి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు ప్రాంతాన్ని సోమవారం కార్పోరేటర్ కాలనీల వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిష్టియన్ కాలనీ నుండి అనురాద కాలనీ పెట్రోల్ బంక్ వరకు గతంలో రెయిన్ వాటర్ పోవడానికి 12 వందల డయా పైపులు వేశారని, దాని పైన కొత్త సిసి రోడ్డు వేయడం కోసం గత పార్లమెంట్ ఎన్నికల పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆయన సహకారంతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులుల మంజూరు చేయించానన్నారు. ఇట్టి సిసి రోడ్డు పనులు ప్రారంభించి జూన్ 20వ తేదీలోపల రహదారిని వినియోగంలోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఈశ్వర్, నర్సిరెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రావు, సంతోష్‌కురువ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ టి20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ - హైదరాబాద్ సీజన్ -1 ప్రారంభం

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ౣ11 స్పోర్ట్స్ సౌజన్యంతో డాక్టర్ టీడీఆర్ రెడ్డి ఆర్థో కేర్ ఈవెంట్ క్యూరేటెడ్ బై - డ్రీమ్జ్ ఎంటర్టైన్మెంట్స్ డాక్టర్స్ టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ౣ - సీజన్ 1ని ప్రకటించింది. 24 మే - 2 జూన్ 2024 వరకు గ్రాండ్ ఎరీనా స్పోర్ట్స్ కౌంటీ, మహేశ్వరం, హైదరాబాద్లో నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ క్రికెటర్లను రోల్ మోడల్లుగా చూపడం ద్వారా ఆరోగ్యం, క్రీడలు వెల్‌నెస్ ను ప్రోత్సహించడం ఈ టోర్నమెంట్ యొక్క లక్ష్యం. వైద్యులు తమ బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ క్రీడలు వెల్నెస్ కార్యకలాపాలలో పాల్గొనడానికి సమయాన్ని కనుగొనగలిగితే, సామాన్యులు







ఎందుకు కాదు?. ఈ చొరవ ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను పెంచుతుంది ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో క్రీడలను చేర్చుకునేలా ప్రోత్సహిస్తుంది. ఈ ఎడిషన్లో 8 జట్లు పాల్గొంటున్నాయి మరియు రెండు రాష్ట్రాల నుండి 120+ పైగా డాక్టర్ క్రికెటర్లు 40+ హాస్పిటల్స్ నుండి అధిక స్పందనను పొందాయి. మ్యాచ్లు సాయంత్రం రాత్రి సమయంలో రంగు రంగుల జర్సీ దుస్తులతో 20 - 20 ఫార్మాట్లో జరుగుతాయి. 1. కేర్ రైజర్స్, 2. కిమ్స్ లెజెండ్స్ , 3. ఎఐజీ పవర్ బ్లాస్టర్స్, 4. సూపర్ కింగ్స్, 5. మావెరిక్స్, 6. బ్లాక్ రైడర్స్, 7. టైగోన్స్, 8. టీడీఆర్స్ ఏడీ11, టోర్నమెంట్ షెడ్యూల్ , - లీగ్ మ్యాచ్లు: జూన్ 24 నుండి 30 వరకు , - సెమీ-ఫైనల్స్: 31 జూన్ ఫేస్-ఆఫ్ మ్యాచ్: జూన్ 1, - గ్రాండ్ ఫైనల్: జూన్ 220 టోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల కోసం లోగో మరియు జెర్సీల ఆవిష్కరణను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రత్యేక కార్యక్రమం గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని టి-హబ్లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్లో పాల్గొన్న హాస్పిటల్స్ మరియు వైద్యులందరికీ ప్రత్యేకమైన చిరస్మరణీయంగా గుర్తుండేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.. అనిల్ పెండేలా, డ్రీమ్జ్ ఎంటర్టైన్మెంట్స్, ౣ11 స్పోర్ట్స్ డాక్టర్స్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ (ౣ) వ్యవస్థాపకుడు. ౣ11 స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీమతి అంజలి పెండేల మరియు డాక్టర్ ౣ రెడ్డి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్ ౣ20 ౣ 2024 సీజన్ 1 నిర్వాహణ సారధ్యంలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ అతిథులు ఉండడం మాకు గర్వకారణం ఉంది, గౌరవ అతిథులుగా ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జి శ్రీ పాతూరి నాగభూషణం గారు, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ శ్రీ వైవీకే మోహన్ గారు, అధికార ప్రతినిధి మీడియా ఇంచారే తెలంగాణ ఎన్ వి సుభాష్ గారు, డాక్టర్ శ్రీ ఎన్ నవీన, ఐ సర్జన్, డాక్టర్. ఉషా రాణి, సీనియర్ కార్డియాలజిస్ట్, సినిమా నిర్మాత, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ శ్రీ వివేక్ కూచిబొట్ల పలువురు డాక్టర్లు పాల్గోన్నారు.

# నగరంలో మే 26న అతిపెద్ద డయాబెటిస్ ఎక్స్‌పో

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో ఈ నెల 26 వ తేదీన అతి పెద్ద డయాబెటిస్ ఎక్స్ పోను డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ద్వారా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు . ఈ ఎక్స్పులో డయాబెటిక్ మెనేజ్మెంట్ పై తమ ఆలోచనలను పంచుకోవడానికి పలువురు ప్రఖ్యాత వైద్యులు మరియు నిపుణులు ఒకచోట చేరుతారనీ అందువల్ల ఈ ఎక్స్ వినియోగదారుల కోసం అవసరమైన విస్తృఎత డియాబెటిక్ ఫ్రెండ్లి ఉత్పత్తులను కూడా అందుబాటులో ఉంచుతుందనీ వారు తెలిపారు. జే .అర్. సి కన్వెన్షన్స్ ట్రేడ్ ఫెయిర్స్, జూబ్లీహిల్స్ లో ఉదయం 7:00 నుండి సాయంత్రం 7:00 గంటల వరకు అతిపెద్ద డయాబిటిస్ ఎక్స్ పోను నిర్వహిస్తోందనీ అవసరమైన వారందరూ తప్పని సరిగా ఈ ఎక్స్ పో ను సందర్శించాలని కోరారు. .



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా క్రీడా ఉత్సవాలు 2024 ను ఘనంగా నిర్వహించారు. ఈనెల 15 నుంచి 19 వరకు నగరంలో యువకులు, విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు మరియు స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. తెలంగాణ వీర శైవ, లింగయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీల్లో మొత్తం 21 టీమ్స్ పాల్గొన్నాయి. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్పలు మాట్లాడుతూ.... క్రీడలు మానసికల్లా ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ పోటీల్లో హైదరాబాద్ చార్మినార్ (భవాని జువెలర్స్) భవాని టైగర్స్ టీమ్స్ ఫైనల్ గా గెలిచారు. ఈ సందర్భంగా తెలంగాణ వీర శైవ, లింగయత్ లింగ బలిజ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రావణి మా శెట్టి టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



మన్సూరాబాద్ శ్రీ శ్రీ బీరప్ప కామరతి దేవి ల కళ్యాణోత్సవానికి ఆలయ కమి టీ చైర్మన్ కర్రె శంకర్ ఆహ్వానం మేరకు హాజరై పూజలు నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం రవీందర్ యాదవ్ మరియు తెలంగాణ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలె నరసింహ కురుమ మరియు కురుమ న్యాయవాదుల సంఘం సభ్యులు కోశిక రవిచందర్, బండ మల్లేష్, హైకోర్టు న్యాయవాది మోహన్ గౌడ్ తదితరులు

**కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# గుంటి జంగయ్యకు నివాళులు అర్పించిన కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు మంచి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగిన అమరులను స్మరించుకోవడంతో పాటు వారు చూపిన సన్మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ తెలిపారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్ కాలనీ వ్యావ స్థాపకులు గుంటి జంగయ్య వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కాలనీలోని గుంటి జంగయ్య విగ్రహానికి కుట్ల నర్సింహ్మా యాదవ్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ మాట్లాడుతూ ఆనాడు ఎల్బీనగర్ ప్రాంతంలోని పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించి పేదల కోసం కాలనీని ఏర్పాటు చేసిన ఆదర్శనీయులు గుంటి జంగయ్య లాంటి మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, సీనియర్ నాయకులు బాలక్రిష్ణ, సుజాతరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్, కాలనీ అధ్యక్షులు సుధాకర్, జనరల్ సెక్రటరీ రవినాయక్, బిక్షపతి, యాదగిరి, బాలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ఐ గెలాక్సీకి బెస్ట్ చాప్టర్ అవార్డు

**- సినీ నటి క్రాంతి బలివాడ చేతుల మీదుగా అందజేత**





హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీఎన్ఐ గెలాక్సీ 'బెస్ట్ చాప్టర్ అవార్డు'ను అందుకుంది. బీఎన్ఐ హైదరాబాద్ రీజియన్ లో ప్రామిసింగ్ చాప్టర్ బీఎన్ఐ గెలాక్సీ. బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ లో నిర్వహించిన వేడుకల్లో బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ జీ సతీష్ కుమార్ కు రేస్ గుర్రం, సలార్ ఫేమ్ నటి క్రాంతి బలివాడ్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎన్ఐ వేడుకలలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. మీలో ప్రతి ఒక్కరూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఇది అంత సులభమైన ప్రయాణం కాదన్నారు. దీనికి అంకితభావం, నిబద్ధత, పట్టుదల అవసరమన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అది తెచ్చే సంతృప్తి అపారమైనదన్నారు. భారతదేశ వృద్ధిలో భాగం కావడం, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు వర్ధమాన వ్యాపారవేత్తనని, కానీ విధి నన్ను టాలీవుడ్‌కి నడిపించిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరిన్ని విజయాల కోసం కృషి చేయడానికి ఇది స్ఫూర్తిని ఇస్తుందన్నారు. గ్రూవు ఐకమత్యంతో ముందుకు వెళ్లడానికి, వ్యాపారాలను తదుపరి స్థాయికి తీసుకు వెళ్లడానికి ఇది ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. నాలుగేళ్ల నుంచి ఈ బీఎన్ఐ గెలాక్సీ నడుస్తుందన్నారు. ఇందులో యాభై మంది వ్యాపారులు నెట్‌వర్కింగ్ కార్యక్రమాల ద్వారా తమ వ్యాపారాలకు సహకరించుకుంటున్నారని తెలిపారు. పదిహేను వేల రెఫరల్‌లను మార్పిడి చేసుకున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ బీఎన్ఐ గెలాక్సీ బీఎన్ఐ హైదరాబాద్‌లో మెరుస్తున్న ఒక నక్షత్రం అన్నారు. ఈ గ్రూప్ సభ్యుల అంకితభావం విశేషమైన విజయాలకు పేరుగాంచిందన్నారు. ఈ అవార్డు సభ్యుల కృషి, సహకారానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. బీఎన్ఐ గురించిబీఎన్ఐ 39 సంవత్సరాల క్రితం ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, బిజినెస్ రెఫరల్ ఆర్గనైజేషన్. 79 దేశాలలో 3.25 లక్షల మంది సభ్యులను కలిగి ఉంది. గత 12 నెలల్లో సభ్యుల నుంచి 14.06 మిలియన్ల సిఫార్సులు జరిగాయి. గీవార్స్ గెయిన్ అనేది బీఎన్ఐ సభ్యుల కాన్సెప్ట్. ఇది నెట్‌వర్క్ చేయడానికి, సహకరించడానికి ముఖ్యంగా వ్యాపార సిఫార్సులకు అవకాశం కల్పిస్తుంది. బీఎన్ఐ భారతదేశంలో 19 సంవత్సరాలు క్రితం ఏర్పాటైంది. దేశంలోని 130 నగరాల్లో 58651 మంది సభ్యులను కలిగి ఉంది. బీఎన్ఐ హైదరాబాద్ 11 సంవత్సరాల క్రితం ఏర్పాటైంది. ఇది మూడు వేల మెంబర్‌షిప్‌కు చేరువలో ఉంది. హైదరాబాద్ ప్రాంతం వృద్ధి అసాధారణంగా ఉంది. బీఎన్ఐ ద్వారా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలుగా గుర్తించబడింది.



ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డా. రోహిన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు గజమాలావేసి శుభాకాంక్షలు తెలిపిన. సోమాజీగూడ డివిజన్ ప్రెసిడెంట్.నారికేళ నరేష్ కుమార్.శ్రీనివాస్ యాదవ్.గొ ల్లల రాజు.దినేష్. సుభాష్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఖైరతాబాద్,మేజర్ న్యూస్:

## నేడు హయత్ నగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రాంతంలో సూచించిన కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ఆల్ ఇండియా రేడియో ఫీడర్ 33/11 ఆటోనగర్ నుండి 08:00 నుండి 13:00 గంటల వరకు విద్యుత్ ఉండదు. 33/11 హయత్‌నగర్ నుండి వెలువడే 11 లెక్చరర్స్ కాలనీ ఫీడర్) 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు కవర్ చేయబడిన ప్రాంతాలు: లెక్చరర్స్ కాలనీ, వినాయక్ నగర్ బి) 11:00 గంటల నుండి 13:00 గంటల వరకు కవర్ చేయబడిన ప్రాంతాలు: కాలనీ, సూపర్‌వైజర్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, కాలనీ, వీరబద్ర కాలనీ నగర్ నుండి మల్కాపూర్ వరకు జాతీయ రహదారి పనిని చేపట్టడానికి మరియు ఫీడర్ నిర్వహణ పనులను చేపట్టడానికి విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు తెలిపారు.

# పిల్లలలో కంటి క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

**- అవగాహన, నిధుల సేకరణకు వైటథాన్ రన్ నిర్వహణ - ఈ రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వినీత్**






హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లలలో కంటి క్యాన్సర్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పిల్లలలో రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) పై నిర్వహించిన 'వైటథాన్ రన్‌ను గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ జెండా ఊపి ప్రారంభించారు. 'వైటథాన్ రన్ ఇది ఆరో ఎడిషన్. ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం ప్రారంభమవుతుంది. ఏడు రోజులపాటు జరుగుతుంది. ఈ రన్ ద్వారా సేకరించిన నిధులతో రెటినోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికి, పరిశోధనకు వినియోగిస్తారు. ఈ సందర్భంగా వినీత్ మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా రోగులకు సహాయం చేసే ఉదాత్తమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దీని ద్వారా సేకరించిన నిధులు చికిత్స ఖర్చును భరించలేని రోగులకు ఉచితంగా చికిత్స అందించడానికి ఉపయోగించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ క్యాన్సర్ హెడ్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ 'రెటినోబ్లాస్టోమా' కంటి క్యాన్సర్‌పై అవగాహన కోసం ఈ రన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లల కళ్లలో కనిపించే వైట్ రిఫ్లెక్స్ కంటి క్యాన్సర్ సంకేతం కావచ్చన్నారు. రిఫ్లెక్స్ ఉన్న పిల్లలను వెంటనే కంటి స్క్రీనింగ్ కోసం తీసుకెళ్లాలన్నారు. రెటీనాలో కణితి ఏర్పడటం ఈ వైట్ రిఫ్లెక్స్‌కు దారి తీస్తుందన్నారు. ప్రారంభ దశలో రెటినోబ్లాస్టోమాను గుర్తించడం చాలా కీలకమన్నారు. ఎందుకంటే, ఇది దృష్టిని, కంటిని సంరక్షించడంలోనూ ప్రాణాలను రక్షించడంలోనూ సహాయపడుతుందని తెలిపారు. రెటినోబ్లాస్టోమా వంశపారంపర్యంగా వస్తుందన్నారు. ఆయా కుటుంబాలలో తరువాతి తరం పరీక్షలు చేయించుకోవాలన్నారు. రెటినోబ్లాస్టోమా అనేది అరుదైన కంటి క్యాన్సర్ అన్నారు. ఇది ప్రధానంగా మూడేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. చికిత్సలో సాధారణంగా అనేక ఖరీదైన విధానాలు, శస్త్రచికిత్సలు ఉన్నాయని చెప్పారు. అనేక నెలల పాటు నిశిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. గత దశాబ్దంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 2500 పైగా రోగులకు చికిత్స చేసిందన్నారు. వీరిలో 60 నుంచి 65 శాతం మంది రోగులకు ఉచితంగా చికిత్స అందించామన్నారు. ప్రతి సంవత్సర రెటినోబ్లాస్టోమాతో బాధపడే 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తుందన్నారు. వీటిలో 40 శాతం తరువాతి దశలలో.. 10 శాతం చివరి దశలో ఉన్నాయన్నారు. ముందుగా గుర్తించడం, చికిత్స చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ కంటి క్యాన్సర్ లేదా రెటినోబ్లాస్టోమా అనేది అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఆరేళ్ల పిల్లల వరకు కనిపించే విషయమన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో 90 శాతం మందికి నయమయ్యే అవ కాశం ఉందన్నారు. అయి తే, ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స పొందడం చాలా అవసరమన్నారు. ఈ రన్లో 2200 మంది పాల్గొన్నారు. వైటథాన్: వైటథాన్ పిల్లల లో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ రెటినోబ్లాస్టామా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్విపిఇఐ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. సత్వరంగా చికిత్స చేస్తే కాన్సరును నయం చేయవచ్చు కాబట్టి కార్యక్రమం త్వరిత గుర్తింపు ప్రాధాన్యతను ఎత్తి చూపుతుంది. పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం రెటినోబ్లాస్టామా ముఖ్య లక్షణం. దీనికి తక్షణ వైద్య సహాయం అవసరం. పిల్లల కళ్ళపై కాంతిని ప్రకాశింప జేసినపుడు, ముఖ్యంగా ఫ్లాష్ తో ఫోటోలు తీసినప్పుడు వారి కనుపాపలో (వెనుకభాగం) కనబడే తెల్లని లేదా పసుపుపచ్చని-తెల్లని మెరుపే తెల్లని ప్రతిబింబం. అల్ప దృష్టి, కంటి ఎరుపుదనం మరియు మెల్లకన్ను వంటివి ఇతర లక్షణాలు. మద్దతు, పాల్గొనడం వైటథాన్ విజ యానికి సమాజం, స్పాన్సర్లు, స్వచ్ఛంద కార్యకర్తల అఖండ భాగస్వామ్యం మద్దతు




## పంజాగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అనుమానాస్పద పరిస్థితిలో వ్యక్తి మరణించిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చేసుకోండి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పంజాగుట్టలోని జాయ్ అలుకాస్ బంగారు ఆభరణాలు వద్ద ఆదివారం రోడ్డుమీద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడం గుర్తించిన షావు లో పనిచేసే డ్రైవర్ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా ఆ వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చనిపోయిన వ్యక్తి ఆ షావు పరిసర ప్రాంతాల్లో గత కొద్ది సంవత్సరాల నుంచి భిక్షాటన చేస్తూ జీవనం చేస్తున్న వ్యక్తి గా స్థానికులు గుర్తించారు. వ్యక్తి శరీరంపై ఎలాంటి గాయాలు లేనప్పటికీ అతను ఎలా చనిపోయాడు అనే విషయం లో వివరాలు తెలుసుకునేందుకు మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించినట్టు పోలీసు లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి గురించి మరిన్ని వివరాలు తెలిస్తే తమకు తెలియజేయాలని దర్యాప్తు అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టు 'రాయప్రోలు'కు ఘన సన్మానం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సాధన సాహితీప్రవంతి,స్వాతంత్రసమరయోధుడు .పాత్రికేయుడు మాదల వీరభద్రరావు స్మారక సమితి,శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మాదల 105వ జయంతి సభ త్యాగరాయగానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతికరంగం సీనియర్ జర్నలిస్టు రాయప్రోలు వేంకట రమణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తి,సాధన నరసింహాచార్య, రాజేంద్రప్రసాద్, సీతారామచంద్రరావు, కీర్తిపురస్కార గ్రహీత మానస సంస్థ రఘుశ్రీ పాల్గొన్నారు.

# నిత్య శ్రామికుడు-ప్రగతి కారకుడు



- సేవా కార్యక్రమాల ప్రదాత సామాజిక కార్యక్రమాల నిర్మాత
- నిత్యం ప్రజల్లోనే, ప్రజా సమస్యలపైనే ప్రత్యేక దృష్టి
- డ్రైనేజీ క్లీన్ చేసినా, బురద కుంటలో దిగినా ప్రజల కోసమే
- పేదలు చనిపోతే దహన సంస్కారాలకు ఆర్థిక సహకారం
- ప్రజలే దేవుళ్ళు వారి సేవలోనే సంతృప్తి
- రెండవసారి కార్పొరేటర్‌గా మరీ తృప్తి
- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రజల ఓట్లతో గెలుపొందిన కార్పొరేటర్ ప్రజల్లోనే ఉండాలి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృాఎషి చేయాలి అలాంటి కోవలోని నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారు. రెండుసార్లు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందినారు దొడ్ల వెంకటేష్ గౌడ్. ప్రజల కోసం బురదలో దిగినా, డ్రైనేజీ క్లీన్ చేసినా, సాటి మానవుడు (నిరుపేదలు) చనిపోతే మానవతా దృాఎక్పథంతో దహన సంస్కారాల కోసం పదేళ్ళుగా ఆర్థిక సహకారం అందించడం అది ఆయనకే సొంతం. నిత్యం పేదల కోసం పనిచేస్తున్న నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అంటారు ప్రజలు. ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం.

**పిజిఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి...** పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన దివంగత ప్రజా నాయకుడు పి జనార్ధన్ రెడ్డి పిలుపుమేర కాంగ్రెస్ పార్టీలో చేరిన దొడ్ల వెంకటేష్ గౌడ్ చాలా కాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. పీజేఆర్ సూచనతో ప్రజలకు సేవలు అందించే సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దొడ్ల వెంకటేష్ గౌడ్. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలే పరమావధిగా పని చేస్తూ ప్రజల కోసం నిరంతరం మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు దొడ్ల వెంకటేష్ గౌడ్. పేదల నాయకుడు పీజేఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన తనకు పేద ప్రజలకు సేవలు అందించడంలోనే ఆనందంగా ఉందంటారు దొడ్ల వెంకటేష్ గౌడ్.

**తెలంగాణ ఉద్యమంలో పాత్ర :** మూడు తరాల ఉద్యమం 60 ఏళ్ల కొట్లాట, చివరికి తెలంగాణ ఏర్పాటు పడి లేచిన కడలి తరంగం తెలంగాణ రాష్ట్ర నినాదం ఉవ్వెత్తున కొనసాగిన ఉద్యమం అధ్యంతం ఆసక్తి కరం. అలాంటి ఉద్యమ సంగ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పెద్దన్న పాత్ర పోషించిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ లో వివేకానంద నగర్ డివిజన్ జేఏసీ కన్వీనర్ గా పనిచేసిన ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉద్యమంలో తాను పాలుపంచుకున్నందుకు అదృాఎష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఉద్యమ సమయంలో మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, సాగరహారం, రిలే నిరాహార దీక్షలు, వంటా వార్పు, రహదారుల దిగ్బంధం, సహాయ నిరాకరణ ధూంధాంల వంటి ఉద్యమ కార్యచరణలో కీలక భూమిక పోషించారు.

**ప్రజా సేవయే పరమార్థం :** ప్రజలకు నిరంతరం సేవలందించడంలోనే సంతృా ఎప్తి ఉంటుందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం సేవలు అందించే నాయకునికే ప్రజల్లో మనుగడ ఉటుందని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అందుకే తాను ప్రజా సమస్యలు పరిష్కారానికి కృాఎషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవలు అందించడంలో నిజమైన ఆనందం ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజల కోసం మురికి కుంటలో దిగినా డ్రైనేజీ క్లీన్ చేసినా ప్రజా సేవకు నిజమైన తార్కానంగా ఉంటుందన్నారు. ఒకసారి డ్రైనేజ్ సమస్య తలెత్తడంతో ఏకంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మురుగునీటి నాళాలు దిగి క్లీన్ చేయడంతో ఏకంగా అప్పటి అయితే పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రశంసించడం విశేషం.

**మానవతా దృాక్పథంతో ఆర్థిక సహకారం :**
నిరుపేదలకు నిరుపేదలకు సంబంధించిన వారు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థికంగా సహకారాన్ని ఇస్తున్నానని, ఇది పది సంవత్సరాలుగా కొనసాగుతుందని తెలిపారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి మన ప్రాంతంలో నివాసం ఉంటూ ఇక్కడ చనిపోయి దవన సంస్కారాలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో తాను పేదలకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరు ఎన్ని సంవత్సరాలు బతికినా బతికినంత కాలం ఎలా బతకాలి అనే విషయంపై ఆలోచించుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగితే ఎలాంటి వైశమ్యాలు ఉండవన్నారు.

# 'నేటి తరానికి స్ఫూర్తి టంగుటూరి ప్రకాశం పంతులు'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి ని ప్రకాశం సంస్థ ఘనంగా నిర్వహించింది అసెంబ్లీ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ సురభివాణిదేవి,సముద్రాల వేణుగోపాలచారి బీఆర్‌ఎస్‌నేత, బీజేపీ నేత రామచంద్రరావు హాస్యబ్రహ్మ శంకరనారాయణ, దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తి గా నిలుస్తున్నారని అన్నారు. ప్రకాశం సంస్థ కు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.సంస్థ చేసే కార్యక్రమాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రకాశం పంతులు మనుమడు టంగుటూరి గోపాలకృష్ణ,డా. మోహన్‌రావు,, రాజశేఖర్,వాణీప్రదీప్, టంగుటూరి శ్రీరామ్ పాల్గొన్నారు. రజాకాం ్లనుండి తెలంగాణను విముక్తం చేయడమే గాక నాడు రజాకార్ల సైన్యం వందనాలు స్వీకరించిన ఏకైక తెలుగు తేజం ప్రకాశం అని టంగు టూరి శ్రీరామ్ అన్నారు.జమలాపురం రాధాకృష్ణ,చిర్రావు సీతారామ య్య,ఎల్లాప్రగడ మల్లికార్జునరావు,ఐతంరాజు కృష్ణకుమార్,సుజాత పాల్గొన్నారు. ం విగ్రహం వద్ద వీరంతా నివాళులు అర్పించారు.

## దశలవారీగా సమస్యలన్నింటికీ పరిష్కారం

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలు తమ దృాఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను దశలవారీగా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, స్థానిక సమస్యలతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పింస్తామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం వారు తమ సమస్యలని విన్నవించుకున్నారు. దానికి సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి సమస్యల పరిష్కారం కోసం కృా ఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాసరావు, ప్రభాకర రెడ్డి, సర్ల లక్ష్మణ్, ఎన్.బాలకృాఎష్ణ, చిరంజీవి, సన్ని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా బాలలకు 'రసమయి' పురస్కారాలు



నృత్యం-12,సంగీతం-7,ఫోటోగ్రఫీ-1,చిత్రలేఖనం-7,వీణ-1/బాలలకు రసమయి బాలల ఉగాది పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకేరాము, కార్యనిర్వహణ కే.నరసింహారావులు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.జస్టిస్ బి.చంద్రకుమార్, డా.ఎస్పీభారతి, డా.ఎంకేరాము, మెలుగు,శ్రీనివాసులు, రత్నాకరశర్మలు పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## కార్టూన్ విజేతలకు సత్కారం



తెలుగు కార్టునిస్టుల దినోత్సవం రవీందభ్రారతి లో ఘనంగా జరిగింది.తలిశెట్టి రామారావు ;శేఖర్ ;బాపు రమణ ; కార్టూన్ మిత్ర పు ర స్కారాలు ప్రదానం చేశారు.జయదేవ్ రాజలక్ష్మి కార్టూన్ అకాడమీ సమర్పణ లో క్రిష్ణకిషొర్ కార్టూన్ పుస్తకం ఆవిష్కరణ జరిగింది.మామిడి హరిక్రిష్ణ హర్షవర్ధన్ సుధామ సత్యవాణి సుబ్బరాజు అతిధులుగా హాజయ్యారు.సత్కళ భారతి హాస్యానందం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.జీ.సత్య నారాయణ పీ.రాము పాల్గొన్నారు.
**ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072